
https://vijayamdaily.com
# విజయం
పేజీలు :
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / ఫిబ్రవరి 21 / 2023
https://vijayamdaily.com







- ఐక్యమైన బీఆర్ఎస్ నేతలు
- ఖమ్మంలో అత్యవసర సమావేశం
- వైరా మున్సిపల్ పై గురి
అవిశ్వాసానికి తెర..?
- పొంగులేటికి స్పీడ్‌కు బ్రేకులేసేందుకేనా..?
- ఇల్లందు మున్సిపల్ సమస్య పరిష్కరించేందుకా..?
- దూరంగా ఉన్న మాజీ మంత్రి..?

5లో....

# అందుకోసమేనా..!

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అగ్రనాయకులు ఐక్యమైయ్యారు.. ఆయనొక్కరు మినహా మిగిలినవారందరు అత్యవసర సమావేశమైయ్యారు.. అది ఎందుకోసం..? ఎవరి కోసం..? పార్టీని రక్షించడం కోసమా..? పార్టీ నుంచి వెళ్లిపోతున్నవారిని కాపాడుకునేందుకా..? వెళ్లిపోయిన నేతల సంగతేంటో తెల్చేందుకా..? ఏం జరగబోతుంది ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీలో.. శివరాత్రి పర్వదినం ముగిసిందో లేదో..? మరసటి రోజునే అత్యవసర సమావేశమైన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఏం చర్చించుకున్నారు.. ఎలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు.. మరిన్ని వివరాల కోసం 'విజయం' ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం.

# డోంట్ వర్రీ ఫ్రెండ్స్..

- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు
- దశల వారి ప్రక్రియకు కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్‌కు
వినతిపత్రాన్ని అందించిన జర్నలిస్టులు

3లో....



ఖమ్మం ఫిబ్రవరి 20(విజయం న్యూస్):

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పేర్కొన్నారు.

# గ్రీవెన్స్ డేకు అనూహ్య స్పందన

సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి 5లో..

ప్రజా సమస్యలనుతక్షణమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం








# వైరాలో పొలిటికల్ హీట్

- మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం 5లో.
- 16మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతి
- లీడింగ్ చేసిన ఎమ్మెల్సీ తాతామధుసూదన్
- బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ మద్దతు
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్
- జడ్పీచైర్మన్ పై రేపో..మాపో..?

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## – ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్షా చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 20(విజయం న్యూస్):**

మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 4వ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యుస్, మార్చి 6న ఇన్విరాన్ మెంట్ పరీక్షలు, 15 మార్చి నుండి ఇతర సబ్జెక్టుల పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ స్టేట్ బోర్డు, హైదరాబాద్ ఆదేశాలను జారిచేసిన క్రమంలో జిల్లాలో పరీక్షల నిర్వహణకు 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇట్టి కేంద్రాల్లో 17,890 మంది మొదటి, 17,967 రెండవ సంవత్సరం మొత్తంగా 35,857 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల ప్రశ్నపత్రాల భద్రపర్చుటకు పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ చేయాలని, పరీక్షల సమయంలో సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గదిలో సిసి కెమెరా ల నిఘాలో ఉన్నట్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించకూడదని ఆయన తెలిపారు. త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. కేంద్రం దగ్గర్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన అన్నారు. కేంద్రం లోపల, పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, ఎస్బి ఏసిపి డి. ప్రసన్నకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, ఆర్సీవోలు జ్యోతి, ప్రత్యుష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర పట్టణం చాలా చారిత్రాత్మకమైన పట్టణం..

### - హైద్రాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్యం కోసం పోరాటానికి చేయూత అందించిన ప్రాంతం మధిర

**(మధిర/ఖమ్మం-విజయం న్యూస్)**

నాడు హైదరాబాద్ రాష్ట్రం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తున్న రోజుల్లో సర్దార్ జమలాపురం కేశవరావు నాయకత్వంలో,హైద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న స్వామి రామానంద తీర్థ నిజాం నవాబ్ రజాకార్ల తో పోరాటం చేస్తున్న సమయంలో గాయాలు,అయిన వారికి ఇక్కడ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అండగా ఉండి మరలా వారిని పోరాటానికి సన్నద్ధం చేసిన ప్రాంతం మధిర ప్రాంతమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గుర్తు చేశారు. మధిర పట్టణంలో శిథిలావస్థలో ఉన్న కోర్టు భవనాన్ని లాయర్లు, బార్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించిన అనంతరం సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు మీడియా తో మాట్లాడుతూ ఇలాంటి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందాలి అన్నదే నా కోరిక,నా ప్రయత్నమని అన్నారు. ఇలాంటి ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం దానికి తోడుగా విద్య,పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందితే మధిర ప్రాంతానికి తిరుగుండదని, విద్య అభివృద్ధి లో భాగంగా మనం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల,రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే జేఎన్ టీయు లాంటి కళాశాల కూడా ఒకటి కావాలని కోరడం జరిగిందన్నారు. ..అందుకు నా ప్రయత్నం జరుగుతుందన్నారు. గతంలో అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసుకు న్నాం, అలాగే కస్తూరిబా లాంటి రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేసుకున్నాం వాటికి అనుబంధంగా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. మారుతున్న పారిశ్రామిక,ఆధునిక అవసరా లకు అనుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలతో ఆ డిగ్రీ కలశాల ఉండాలి అని ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. అలాగే ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలని కూడా ప్రయ త్నం ఉన్నదని అన్నారు. నేను మొదట నుండి చెప్పేది మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అవసరం తద్వారా పట్టణం పరిశుభ్రంగా,దోమల బెడద,పందుల బెడద లేకుండా ఉంటుంది....దానికోసం మొన్న అసెంబ్లీలో మాట్లాడాను,అందుకు కృషి చేస్తానని అన్నారు. మధిర లో ప్రవేశించడా నికి అలాగే బయటకు వెళ్ళడానికి ఒక్కటే రహదారి ఉన్నదని, అందువలనే మధిర విస్తరణ కూడా వేగవంతంగా జరగడంలేదు అందుకు అనుగుణంగా సమాంతరంగా రహదారులు అభివృద్ధి చేయాలని అన్నారు. తగు ప్రణాళికల అందుకు సిద్ధంగా ఉన్నాయ ని తెలిపారు. ఇందిరా డైరీ ఏర్పాటు కూడా అవసరం వ్యవసాయ ఆధారిత పరిశ్రమ కు సంబంధించి ఇందిరా డైరీ లో అందర్నీ భాగస్వాములు చేసి ఇది ఏర్పాటు చేయాలని ఆలోచనా అందుకు కూడా నా ప్రయత్నం చేస్తానని హామినిచ్చారు.

# శివరాం యాదవ్ సేవలు మరువలేనివి



**కామేపల్లి (విజయం న్యూస్)**

అకాల మరణం చెందిన శివరాం ప్రసాద్ యాదవ్ సేవలు మరువలేనివి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం శివరాం ప్రసాద్ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ్, లోకేష్ యాదవ్ మచ్చ శ్రీనివాసరావు, దుబాకుల శ్రీనివాస్ పగడాల నాగరాజు మేకల సుగుణా రావు యాదవ్ పాల్గొని వారి కుటుంబానికి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వారి నాన్నగారు అమరబోయిన సైదయ్య నాకు గొర్రెల సంఘాల ఏర్పాటు చేయుటకు మార్గదర్శకులుగా, ఎంతో స్ఫూర్తిదాయకమని, అదే బాటలో క్రమశిక్షణతో ఉపాధ్యాయ వృత్తి చేస్తూ యాదవ సంఘానికి అనేక సేవలు చేశారని వారి మరణం యాదవ సంఘానికే కాక నాకు వ్యక్తిగతంగా తీవ్ర వేదనకు లోనయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. వక్తలు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ ద్వారానే యాదవుల ఐక్యంగా ఉంటారని, వారి హక్కులు సాధించుకుంటారని ప్రగాఢంగా నమ్మేవారని, వారి ఆశయ సిద్ధి కోసం మేమంతా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడగాని పరమేష్, చింతలచెరువు లక్ష్మి, విజయలక్ష్మి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, న్యాయవాదులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కారేపల్లి, మధిరలో నామ పర్యటన

**ఖమ్మం (విజయం న్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల్లో స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులతో కలసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం కార్పొరేషన్ తో పాటు వైరా నియోజకవర్గంలోని కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి, అప్పాయిగూడెం, రొట్టమాకిరేవు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తో కలిసి పర్యటించి, ఆయా గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను నామ ప్రారంభిస్తారు. అనంతరం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజుతో కలసి, మధిర పట్టణంతో పాటు మండలంలోని మహాదేవపురం, చిలుకూరు, ఖమ్మంపాడు, నిధానపురం, మాటూరుపేట, మాటూరు తదితర గ్రామాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి, ఓదారుస్తారని తెలిపింది. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్య క్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.



# ఇల్లెందు మున్సిపాలిటీలో పాలన కుంటుపడుతోంది

## ఇల్లెందు ప్రజలను రాజకీయం నుంచి కాపాడాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

ఇల్లెందు మున్సిపాలిటీలో పాలన కుంటుపడుతోందని, పార్టీలు, రాజకీయాల నుంచి ప్రజలను కాపాడాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ కోరారు. సోమవారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక మిత్రులతో ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో వర్గ విభేదాలతో రచ్చకెక్కినటువంటి వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్ రావు వాళ్ళ మధ్య విభేదాల నేపథ్యంలో ఇల్లందు మున్సిపాలిటీ పాలనాపరమైన వ్యవస్థ కుంటు పడ్డది. అసమతిగా ఉన్న వార్డ్ కౌన్సిలర్లు చైర్మన్ తీరును వ్యతిరేకిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదును తిరస్కరించి వాళ్ల అడిగినా అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్ ఏ విషయం తేల్చకుండా వారిని అక్కడ నుంచి పంపించడం జరిగిందని



తెలిపారు. వార్డ్ కౌన్సిలర్లు అందరూ కలెక్టర్ కి మొరపెట్టుకొని చైర్మన్ తీరు బాగోలేదని ఆరోపించారు. వార్డ్ కౌన్సిలర్లకు ఎవరికీ తెలియకుండా వార్డులల్లోకొచ్చి శంకుస్థాపనలు, ఇతర కార్యక్రమాలు వార్డ్ కౌన్సిలర్ కు సంబంధం లేకుండా ఒంటెద్దు పోకడబోతున్నాడని, మహిళ కౌన్సిలర్లను అసభ్యంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ఆయనకు వ్యతిరేకంగా 16 మంది వార్డ్ కౌన్సిలర్ల ఉన్నామని, కలెక్టర్ కు వినతి చేయబోతే కనీసం లెక్కచేయకుండా తిరస్కరించినటువంటి పరిస్థితి రావడం దారుణమన్నారు. ఇల్లెందు పట్టణంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాళ్ళ బాధలను ఇబ్బందులు ఎవరికి తెలియ చేయాలో అర్థం కానటువంటి అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారని తెలిపారు. అధికారులు ఇల్లెందు ఎమ్మెల్యే, జిల్లా మినిస్టర్లు జోక్యం చేసుకొని ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలంటే అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. లేని పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పోదాం వీరయ్య జోక్యంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమస్యని అతి త్వరగా పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు మసూద్, పట్టణ బీసీ సెల్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ..

## టీయుడబ్ల్యుజే సత్తుపల్లి డివిజన్ మహాసభలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హామీ

**సత్తుపల్లి (విజయం న్యూస్):**

సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా పంపిణీ చేస్తామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన టీయుడబ్ల్యుజే (టీజేఎఫ్) డివిజన్ మహాసభ జిల్లా కోశాధికారి తోట కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై మాట్లాడుతూ త్వరలో పెనుబల్లి పర్యటనకు రానున్న మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పెనుబల్లి మండల ంలో జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలాన్ని ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఆయన చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందన్నారు. తదుపరి నియోజకవర్గంలోని సత్తుపల్లితో పాటు కల్లూరు, తల్లాడ, వేంసూరు, మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలనది తన కోరిక కూడా అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభ లో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ నేపథ్యంలో ఇప్పటికే ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ప్రభుత్వం 5 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయిస్తూ జీ.వో జారీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం రూ.100 కోట్లు కేటాయించడంతో పాటు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, జారీ చేసిందని గుర్తు చేశారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐదు మండలాల్లో 15 ఏళ్ల పైబడి పనిచేసిన సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సభలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, భద్రాద్రి జిల్లా నాయకులు వట్టికొండ రవి, దుగ్గిదేవర అజయ్ కుమార్, వబిలిసెట్టి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, ఎంపీపీలు పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసిలు చెక్కిలాల మోహన్ రావు, దిరిశాల ప్రమీల, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, టి.యు.డబ్ల్యు.జే నాయకులు జమ్ముల రాజేష్ రెడ్డి, రామిశెట్టి రమేష్, బొల్లిపోగు సురేష్, నర్రా అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

## రైల్వే స్టేషన్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన రేగకు కృతజ్ఞతలు

**అశ్వాపురం ఫిబ్రవరి 20 (విజయం న్యూస్)**

హెవీవాటర్ ప్లాంట్, బిపిఎల్ కర్మాగార ఉద్యోగులు, విద్యార్థుల ప్రయాణికులు సౌకర్యార్థం మణుగూరు నుండి సికింద్రాబాద్ వెళ్ళు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ను అశ్వాపురం రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసి స్టేషన్ లో టికెట్ కౌంటర్ ను ఏర్పాటు చెయ్యాలని అశ్వాపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ భుఖ్య చందులాల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా



వేశంలో ఆయన తిరుమల గూడెం తండ నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేగ అంటే పుడమి తల్లికి కూడా పండుగా, ప్రజల కోసం ఆయన చేసే సేవ తెరిచిన పుస్తకం, ఆయన ఎన్నటికీ, ఎప్పట్టికి, ప్రజా సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే తన లక్ష్యంగా సాగుతూ ఉన్నటువంటి గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే రేగా కాంతారావు అని అన్నారు.



## వలస కూలీల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**అశ్వాపురం, ఫిబ్రవరి 20, ( విజయం న్యూస్)**

మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీలోని బిజి కొత్తూరు గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో ఇటుక బట్టీల వలస కూలీల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మొత్తం 73 మందికి బలామృతం, గుడ్లు, పాలు, బియ్యం, నూనె, పప్పు, పౌష్ఠిక ఆహారం లను మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల మడుగు సెక్టార్ అంగన్వాడీ సూపర్ వైజర్ పి రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ శైలజ, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబాల్లో వెలుగూ నింపింది కాంగ్రెస్సే

### కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో భట్టి విక్రమార్క

**(బోనకల్/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బోనకల్ మండల కేంద్రములోని రైతు వేదికనందు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే భారం అనుకునే సంఘటనలు చూసి పేద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ హయాంలో బంగారు తల్లి పథకాన్ని తీసుకొచ్చామని గుర్తు చేశారు.బంగారు తల్లి పథకంతో పేదింటి కుటుంబాల్లో వెలుగూ నింపినట్లు తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరుకునే వాళ్ళలో తాను ముందుంటనని అన్నారు.



## తల్లి బిడ్డల సంరక్షణ కోసమే న్యూట్రిషన్ కిట్లు పంపిణీ..


**- మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజ...**

**చంద్రుగొండ 20( విజయం న్యూస్):**

తల్లి బిడ్డల సంరక్షణ కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చంద్రుగొండ మండల వైద్యాధికారిణి డాక్టర్ కనకం తనూజ అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ రోజు గర్భిణీలకు పరీక్షలు చేయడము జరిగినది.అలాగే గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజ న్యూట్రిషన్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రులను సకల సౌకర్యాలతో



తీర్చిదిద్దారన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా అన్ని సౌకర్యాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగానే గర్భిణీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవడానికి ముందుకు రావడం జరుగుతుందన్నారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటి వెలుగు కార్యక్రమం చంద్రుగొండ గ్రామ పంచాయితీ లో 23:02:2023 గురువారం వరకు మాత్రమే చంద్రుగొండ గ్రామ పంచాయితీ నందు జరుగును. కావున చంద్రుగొండ ,అయ్యన్నపాలెం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రఘునందన్ సాయిబాబు , హెల్త్ సూపర్వైజర్ ఇమామ్ ,స్టాఫ్ నర్స్ శంకరమ్మ, కేవీ టీమ్ రేఖన,నీలిమ,ఎల్ టి కిరణ్, , ఏఎన్ఎం లు,డి ఈ ఓ ప్రశాంత్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



PROCEEDINGS OF THE SECRETARY, MAHATMA JYOTIBA PHULE TELANGANA B.C. WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY, HYDERABAD.
PRESENT : Dr. MALLAIAH BATTU, M.A.,Ph.D.

Proc.No. 1408/A1/2022-23 Dated: 20.02.2023

Sub :- MJPTBCWREIS - Hyderabad - Shifting of Smt.G.Nirosha, Principal Gr.II fro[m] MJPTBCWRS (G), Bellampally town to MJPTBCWRS (G), Yerrupalem, Khammam District - Orders Issued.

**

ORDER:

For smooth functioning of MJPTBCWRE Institutions, Smt.G.Nirosha, Principal G[r.II] from MJPTBCWRS (G), Bellampally town is hereby shifted to MJPTBCWRS (G), Yerrupalem, Khammam District on administrative grounds.

On shifting of Smt.G.Nirosha, Principal Gr.II, Smt.K.Harika, PGT Social Studies kept as FAC for the post of Principal at MJPTBCWRS (G), Bellampally town until furth[er] orders.

## ఎర్రుపాలెం బీసీ బాలికల హాస్టల్ ప్రిన్సిపాల్ సస్పెండ్

### సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేసిన విద్యాసంస్థల కార్యదర్శి డి.మల్లయ్య

**ఖమ్మం, ఫిబ్రవరి 20(విజయంన్యూస్):**

విధుల నిర్వహణలో వైఫల్యం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, సరుకుల దుర్వినియోగం పై మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, ఎర్రుపాలెం ప్రిన్సిపాల్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎండి. నసీమా బేగం ను సస్పెన్షన్ విధిస్తూ, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డి. మల్లయ్య బట్టు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. కార్యదర్శి అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో ఆయన ఆదేశించారు. బెల్లంపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. నిరోషాను ఎర్రుపాలెం మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేస్తున్నట్లు మరో ఉత్తర్వుల్లో కార్యదర్శి పేర్కొన్నారు.

## డోంట్ వర్రీ ఫ్రెండ్స్..

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సూచన మేరకు జర్నలిస్టుల బృందం సోమవారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కు వినతి పత్రం సమర్పించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన హామీలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి తమ న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. అనేక ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని , అనేక కష్టనష్టాలను అనుభవిస్తూ నిరంతరం పనిచేస్తున్నారని, అటువంటి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొందరికే సర్వే జరిగిందని, మిగిలిన వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ సర్వే జరిపించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ స్పందిస్తూ... జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ప్రక్రియ కొనసాగుతుందని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇతర ప్రాంతాలకు చెందిన వారిని గుర్తించి, లోకల్ వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, యూనియన్ జిల్లా, నగర నాయకులు పానకాలరావు, వేర్పుల నాగేశ్వరరావు, మోహన్, మందుల వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, పురుషోత్తం, వెంకటేష్, పప్పుల వేణు గోపాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లూర్దు మాత సిల్వర్ జూబ్లీ వేడుక

**పది రోజులు పండుగ వేడుక**
**అంగరంగ వైభవంగా చర్చి అలంకరణ**
**ముఖ్య అతిథిగా బిషప్ ఉదుముల బాల,ఎమ్మెల్యే సండ్ర**

తల్లాడ (విజయం న్యూస్):

ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పది రోజులు పాటు నిర్వహించిన ఈ వేడుక సోమవారంతో ముగిశాయి. మొదటిగా లోతు మాత విగ్రహంతో తల్లాడ ప్రధాన రహదారిలో బాణసంచా కాలుస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు.జిల్లాలోని అతిపెద్ద చర్చిగా గుర్తింపు పొందిన తల్లాడ లూర్దు మాత పుణ్యక్షేత్రం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. 1998 లో లూర్దు మాత చర్చిని నిర్మించారు అప్పటి నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పుణ్యక్షేత్రంగా రూపొందింది. లూర్దు మాత పుణ్యక్షేత్రం తరపున పిల్లల వసతిగృహం కూడా నిర్వహించారు. క్రిస్టమస్ జనవరి 1నా నిర్వహించే పండుగలకు మండలం



నలుమూలల నుంచి భక్తులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. సుమారు రెండువేల మంది ప్రార్థనలో పాల్గొని వీక్షించే సదుపాయంతో చర్చి నిర్మాణం చేపట్టారు. సోమవారం నిర్వహించిన జూబ్లీ వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలో పాల్గొని విశ్వాస ప్రార్థనలు నిర్వహించారు. వేడుకలకు ముందుగానే చర్చిని కొత్త రంగులతో ముస్తాబు చేశారు. పరిసరాల ప్రాంతాలు అలంకరణలతో భక్తులు పరిసర ప్రాంత ప్రజలు ప్రయాణికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిషప్ ఉదుముల బాల ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతనంగా దేవుని సన్నిధిలోకి వస్తున్న చిన్నపిల్లలను ఆశీర్వదించారు. ప్రభు సన్నిధిలో మెలగాలని చిన్నపిల్లలు దేవుని భక్తితో పెరిగి పెద్దవాళ్లు అయి క్రమశిక్షణతో నడవాలని సూచించారు. వేడుకకు గొప్పగా నిర్వహించిన ఏర్పాట్లను పరిశీలించి తల్లాడ విచారణ గురువులు ఫాదర్ సురేష్ ను అభినందించారు. అనంతరం విచారణ గురువు సురేష్ మాట్లాడుతూ పది రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు హాజరైన వేరే విచారణ గురువులకు అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు విశ్వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుక ఇంత గొప్పగా విజయవంతం కావడానికి ఆర్థిక సహాయం అందించిన సహకరించిన మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, చర్చి కమిటీ సభ్యులకు,వాక్యపదేశకులకు, మరియదళం సభ్యులకు, సంఘ పెద్దలకు సంఘ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి (విజయం న్యూస్):

గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటుగా నిలుస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో నూతనంగా 48.3 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్లకు, 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం సింగో ఒణి వారి సౌజన్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, గ్రామంలో 1



కోటి రూపాయలతో నిర్మాణం అవుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన గొర్ల వెంకట రెడ్డి గ్రామంలో ఇటీవల చనిపోయిన 8 మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000 చొప్పున ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా రూ 50 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, పాల వెంకటరెడ్డి, స్థానిక సర్పంచి కే ప్రభాకర్, సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, స్థానిక ఎంపీటీసీ సుభాషిని, ఎంపీపీ దొడ్డ శంకరరావు హైమావతి, బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## పేద కుటుంబానికి నామ సేవాసమితి చేయూత

ఏన్కూరు, (విజయం న్యూస్)

మండల పరిధిలోని టీ.ఎల్ పేట ఇందిరానగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి నామసేవ సమితి చేయూతనిచ్చింది. ఈ కాలానికి చెందిన జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వీరిది పేద కుటుంబం ఈ విషయం తెలుసుకున్న నామ సేవా సమితి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసింది. ఈ బియ్యాన్ని జన్నారం గ్రామానికి చెందిన నరేష్ జాదవ్ ఆ కుటుంబానికి సోమవారం అందజేశారు. జ్యోతి ది నిరుపేద కుటుంబం అయినందున ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని నరేష్ జాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో చంటి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మూన్నాళ్ళ ముచ్చటగానే సీసీ కెమెరాలు

**- ఏడాది అవుతున్న పట్టించుకోని వైనం**

ఏన్కూరు, ఫిబ్రవరి 20 (విజయం న్యూస్)



జిల్లాలోని పలు వసతి గృహాల్లో సీసీ కెమెరాలు పనితీరు మూన్నాళ్ళ ముచ్చట లానే మిగిలిపోయింది. విద్యార్థుల సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం వివిధ శాఖల పరిధిలోని హాస్టల్లో సీసీ కెమెరాలను గత కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. హాస్టళ్లకు బయటి వ్యక్తుల రాక గురించి, హాస్టల్లోని విద్యార్థుల పరిస్థితి, వసతి గృహాల పనితీరు తదితర వాటి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే కొన్నేళ్లు బాగానే ఉన్నప్పటికీ గత ఏడాది నుంచి ఇవి నిరుపయోగంగా మారాయి. ఒక్కొక్క హాస్టల్ కు 4 నుంచి 6 కెమెరాల వరకు ఏర్పాటు చేశారు వీటికి సరైన రక్షణ లేకపోవడంతో ఇవి దెబ్బతిన్నాయి. దీంతో హాస్టల్ లపై నిఘా లోపించినట్లు అయ్యింది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే వీటికి మరమ్మత్తులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు..

మణుగూరు ఫిబ్రవరి 20( విజయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారం నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై పఠాన్ నాగులు మీరా ని పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు , పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ యొక్క కార్యక్రమంలో పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి నిటా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గొడిశాల చంద్రం, సీనియర్ పాత్రికేయులు నరసింహమూర్తి, ట్రెజరర్ కన్నే రమేష్, సాంస్కృతిక క్రీడా విభాగం తోకలశంకర్, గుమ్మాసు వెంకటేశ్వర్లు మొదలైన వారు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజె సమావేశానికి హాజరైన తల్లాడ ఎంపీపీ

**జర్నలిస్టులకు అండగా ఉంటామని ప్రకటన**

తల్లాడ (విజయం న్యూస్):

సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలో టీయూడబ్ల్యూజె డివిజన స్థాయి సదస్సు సోమవారం సత్తుపల్లి పాత సెంటర్లో జె కన్వెన్షన్ నందు నిర్వహించారు.తల్లాడ మండలం నుంచి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల హాజరైనారు, కార్యక్రమాన్నిదేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుగా ఐదు మండలాల పాత్రికేయ మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సమాజానికి మీరు చేస్తున్న సేవ నిజంగా అభినందనీయమని ఎన్ని ఇబ్బందులు ఎదురైన కుటుంబ పోషణ భారమైన మీరు పడుతున్న ప్రయాసం సమాజానికి మీరిస్తున్న స్ఫూర్తి అమోఘమని,మీ కష్టసుఖాలలో పాలుపంచుకోవడానికి మా నాయకుడు సండ్ర నేతృత్వంలో మేమెప్పుడు సిద్ధంగా ఉంటామని సభాముఖంగా హామీ ఇస్తున్నానని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఐదు మండలాలలో సీనియర్ పాత్రిక మిత్రులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల డివిజన్ స్థాయి సమావేశానికి మొదటిసారిగా హాజరైన ఎంపీపీ,జడ్పీటీసీలు ను పాత్రికేయులు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.

## నాగయ్యకు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భద్రరాజు నివాళి

తల్లాడ (విజయం న్యూస్):



కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన కల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటంనేనీ వెంకటేశ్వరరావు తండ్రి మాజీ సర్పంచ్ కాటంనేని నాగయ్య ఇటీవల మృతి చెందగా వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు వారి నివాస గృహానికి వెళ్లి వారి కుమారుడు కాటమనేని వెంకటేశ్వరరావు పరామర్శించి ఓదార్చారు. నాగయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి. ఆర్. యస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి, బి. ఆర్. యస్ యూత్ మండల అధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరా'లో పొలిటికల్ హీట్

(వైరా/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది.. ఎప్పుడైనా స్వపక్షం వర్సెస్ విపక్షం మధ్య మాటల యుద్ధం నడిచేది.. అవిశ్వాసం పెట్టాలంటే విపక్ష సభ్యులు కష్టపడాల్సి వచ్చేంది. కానీ ఖమ్మం జిల్లా రాజకీయాలు మాత్రం అందుకు బిన్నంగా కనిపిస్తున్నాయి.. అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, వారు ఎన్నుకున్న నాయకుడిపై అవిశ్వాసం పెడుతున్న వింత పరిస్థితికి ఖమ్మం జిల్లా వేదికైంది. మొన్నటి వరకు ఇల్లెందు మున్సిపాలిటీ చైర్మన్ పై హైడ్రామ నడిచినప్పటికి, అవిశ్వాసం ఎటుతెల్చని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ మరో కొత్త చర్చకు తెరలేపింది.. వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి జైపాల్ ను ఆ పదవి నుంచి తొలగించేందుకు బీఆర్ఎస్ పార్టీ మాస్టర్ ప్లాన్ చేసింది. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పీడ్ కు బ్రేక్ లు వేయాలని భావించిన బీఆర్ఎస్ పార్టీ అందుకు తగ్గట్లుగానే వ్యూహాత్మకంగా ఆలోచించి ఎత్తుకు పై ఎత్తు అన్నట్లుగా వ్యహరించింది. ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ పై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు అవిశ్వాసం పెట్టి, ఆ లేఖను కలెక్టర్ కు పంపించి వారందరు క్యాంఫ్ కు తరలివెళ్లారు. దీంతో ఇల్లెందు మున్సిపాలిటీలో కచ్చితంగా అవిశ్వాసం పెట్టాలని భావిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ఆగ్రనాయకత్వం పక్కా స్కెచ్ వేసి కౌంటర్ కు ఎన్ కౌంటర్ ను సృష్టించింది. దీంతో వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్ పై అవిశ్వాసం పెట్టి, ఆ లేఖను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. దీంతో అతి త్వరలోనే ఇల్లెందు, వైరా మున్సిపాలిటీలకు అవిశ్వాసంను కలెక్టర్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



## బీఆర్ఎస్ బలమెంతా..?

వైరా మున్సిపాలిటీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అందులో 18 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాగా, ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలిచారు. ఇందులో సూతకానీ జైపాల్ తో పాటు మరో ముగ్గురు కౌన్సిలర్లు పొంగులేటి శిబిరంలో చేరారు. దీంతో బీఆర్ఎస్ సంఖ్య 14 కు తగ్గింది. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. దీంతో మొత్తం బీఆర్ఎస్ బలం 16కు చేరింది.

## దమ్ముంటే నాపై అవిశ్వాసం పెట్టాలన్న జైపాల్

వైరా నియోజకవర్గంలోని పొంగులేటి ఆత్మీయ సమ్మేళనంలో మున్సిపల్ చైర్మన్ జైపాల్ చేసిన సవాల్ నేడు పెద్ద హాట్ టాఫిక్ గా మారింది. దమ్ముంటే, దైర్యముంటే నాపై అవిశ్వాసం పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. దీంతో అక్కడ షూరు అయ్యింది అసలు పంచాయతీ. ఇటీవల వైరాలో నియోజకవర్గ స్థాయి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. సమ్మేళనంలో చైర్మన్ సూతకాని జైపాల్ ప్రసంగిస్తూ బీఆర్ఎస్ కు దమ్ము, ధైర్యం ఉంటే నా చైర్మన్ పదవిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలంటూ సవాల్ విసిరారు. అయితే తన వెనుక పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నాడనే విషయాన్ని గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ ను జైపాల్ హెచ్చరించారు. చైర్మన్ జైపాల్ సవాల్ విసరటంతో బీఆర్ఎస్ అధిష్టానం ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి సీరియస్ గా తీసుకుంది. అందులో భాగంగానే ఆదివారం సాయంత్రం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాన అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అందులో భాగంగానే వైరా లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీ కౌన్సిలర్లతో బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాముల నాయక్ ప్రత్యేక అంతరంగిక సమావేశాన్ని నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైంది. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి జైపాల్ ను ఆ పదవి నుంచి తొలగించేందుకు బీఆర్ఎస్ పార్టీ బిగ్ స్కెచ్ వేసింది. అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు తమకు తగిన సంఖ్యాబలం ఉన్నప్పటికీ వ్యూహత్మకంగా కాంగ్రెస్ కౌన్సిలర్లను బీఆర్ఎస్ పార్టీ తమలో కలుపుకుంది.

## కలెక్టర్‌ను కలిసి మంత్రి పువ్వాడ

వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్ ను గద్దెదింపడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరానికి చేరుకున్న కౌన్సిలర్లతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేరుగా ఖమ్మం కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో గంట పాటు చర్చించారు. అనంతరం వైరా కౌన్సిలర్లు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ కలిసి ఖమ్మం కలెక్టరేట్ కు చేరుకుని కలెక్టర్ కు వనతి చేశారు. అతిత్వరలోనే అవిశ్వాసం పెట్టాలని కోరారు.

# అందుకోసమేనా..?

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం రాజకీయం రసవత్తరంగా మారింది.. ఒక వైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ పార్టీని స్థాపించి ఇతర రాష్ట్రాల నుంచి ముఖ్యనాయకులను బీఆర్ఎస్ లో చేర్చుకుంటుండగా, అందుకు భిన్నంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి స్వంత కుంప్పటి పెడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఒక వైపు ప్రధానమంత్రిని టార్గెట్ చేసుకుని విచ్చలవిడిగా ఆరోపణలు, విమ్మర్శలు చేస్తూ దేశవ్యాప్తంగా తమ వైపు తిప్పుకున్న సీఎం కేసీఆర్ ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదే స్థాయిలో బహిరంగ విమ్మర్శలు చేస్తూ తన బలాన్ని పెంచుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. జనవరి 1, 2023న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి దూరమవుతున్నట్లు ప్రకటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వంత కుంపటి పెడుతున్నట్లు ప్రకటించాడు. దీంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో తమ బలం చూపించేందుకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రోజురోజుకు అభిమానుల సంఖ్య పెరిగిపోతుండటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీలో కొంత అలజడి ప్రారంభమైందనే చెప్పాలి.

## అధికార చైర్మన్ పై అవిశ్వాసం..

బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో బలంగా ఉందని చెప్పుకుంటున్న తరుణంలోనే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేరే కుంపటి పెట్టడంతో ఆ పార్టీ నేతల్లో, కార్యకర్తల్లో అలజడి మొదలైంది. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యతో



పాటు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్, అలాగే మరో వైస్ చైర్మన్ ఇలా చాలా ఇంపార్టేంట్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గంలో చేరిపోయారు. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలుగా బరిలో నిలిచి ఓటమి చెందిన నాయకులు పాయం వెంకటేశ్వర్లు, కోట రాంబాబు, మట్టా దయానంద్, తెల్లం వెంకట్రావ్, అధినారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, స్వర్ణకుమారి ఇలాంటి శాసనసభ అభ్యర్థులుగా పోటీ చేసే సమర్థులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గూటిలో చేరిపోవడంతో బీఆర్ఎస్ పార్టీలో కలవరం మొదలైందనే చెప్పాలి. అంతే కాకుండా అధికార పార్టీకి చెందిన చైర్మన్లపై అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టుకునే పరిస్థితికి చేరింది. ఇల్లందు మున్సిపల్ పంచాయతీ మనందరికి తెలిసిందే. అవిశ్వాసం పెట్టాలని ఇప్పటికే కలెక్టర్ ను కలిసి వినతి చేసిన కౌన్సిలర్లు, స్వంతంగాక్యాంఫ్ కు తరలివెళ్లారు. అలాగే మరో మున్సిపాలిటీలో కూడా అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికారపార్టీలో కుమ్ములాటల వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని భావించిన రాష్ట్ర పార్టీ ఖమ్మం జిల్లా పార్టీ నాయకులకు మొట్టికాయలు వేసినట్లుగా తెలుస్తోంది.

## ఖమ్మంలో బీఆర్ఎస్ నేతల అత్యవసర సమావేశం

ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతామధు సూదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకత్వం అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, గాయత్రి రవి, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, రాములు నాయక్, హరిప్రియ నాయక్ లు పాల్గొన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాలేదు. అయితే ఈ సమావేశం అభివద్ది పథకాలను ప్రజలకు అందజేసేందుకు చర్చించుకున్నట్లు చెబుతున్నప్పటికి, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వేగంగా ముందుకు వెళ్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కంట్రోల్ చేయాలంటే, ఆయన వెంట వెళ్తున్న కార్యకర్తలను ఆపాలంటే తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసంపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ రెండు అంశాలపై సుమారు గంటకంటే ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## పొంగులేటి స్పీడ్ కు బ్రేకులేసేందుకేనా..? వైరా పై గురి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పీడ్ కు బ్రేకులేసేందుకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే వైరా నియోజకవర్గంపై దృష్టి సారించింది.. ఇల్లందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ పై పొంగులేటి వర్గీయులు అవిశ్వాసం పెట్టడంతో కౌంటర్ గా వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్ పై బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. అందుకు గాను కలెక్టర్ కు లేఖను అందజేశారు. దీంతో ఖమ్మం జిల్లా రాజకీయాలు మరో సారి హాట్ టాఫిక్ గా మారాయి.. చూద్దాం రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో చూడాలి మరి.

# గ్రీవెన్స్ డేకు అనూహ్య స్పందన

ఖమ్మంప్రతినిధి-ఫిబ్రవరి,20(విజయం న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ దే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జిదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలకై ఆదేశించారు. మంగాపురం గ్రామంకు చెందిన గుగ్గులోతు భేఖరే తన భర్త మరణించారని, తన కుమారుడు తనను చూడటం లేదని తన ఎకరం భూమిని తన పేరున మార్పుచేసి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించడం జరిగింది. రఘునాథపాలెంకు చెందిన గాజుల వెంకటేశ్వర్లు తనకు ఆసరా పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. మధిర మండలం అంబారుపేటకు చెందిన రేపాకుల శ్రీలక్ష్మీ తన భర్త విష్ణుకుమార్ పేరున నేలకొండపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెం.1173, 1171 లో ప్లాట్ నెం.47, విస్తీర్ణం193.33 చదరపు గజములు కొనుగోలు చేయడం జరిగిందని, తేది.15 %--9--%2019న మరణించినారని తమ అత్త, మామలు కలిసి తనకు తెలియకుండా ఖమ్మం నివాసి ఆయిన ఈదు ప్రసాదుకు రిజిష్ట్రరు చేసినారు అట్టి రిజిస్ట్రేషన్‌ను రద్దుపరిచి తను తన కుమారుడు రేపాకుల విష్వంత్‌రాజ్ పేరున మార్పు చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యకై జిల్లా రిజిస్ట్రార్‌ను కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేటకు చెందిన బోయపాటి లలితకుమారి ధరణిపోర్టల్‌లో మిస్సింగ్ సర్వేనెం .123/ఉ/అ/1, దరఖాస్తు చేయడం జరిగిందని అట్టి సమస్యను పరిష్కరించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన మోదుగు దానియేలు మాటూరు గ్రామ రెవెన్యూలో సర్వేనెం.955లో గల కుంటల భూమిని 20 సంవత్సరంల నుండి సాగు చేసుకోవడం జరిగిందని అట్టి భూమి తన స్వాధినంలో సాగులో ఉందని అట్టి భూమిని తన పేరున నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలకై మధిర తహశీల్దారును ఆదేశించారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన గుర్రం వెంకటరామయ్య తన తండ్రి గుర్రం భాస్కరయ్య, వారి అన్నగారు గుర్రం రామయ్య, తమ్ముడు గుర్రం నర్సయ్య ముగ్గురి పేరుమీద ఖమ్మం అర్బన్ రెవెన్యూ మల్లెమడుగు రెవెన్యూ గ్రామం 413/అ1 సర్వేనెంబర్‌లో 8 ఎకరాల 4 కుంటల భూమి జాయింట్ పట్టాగా కలదని, ప్రస్తుతం రికార్డులో గుర్రం నర్యయ్య ఒక్కరి పేరున నమోదు కావడం జరిగిందని అట్టి సమస్యను పరిష్కరించి అట్టి 8 ఎకరముల 4 కుంటల భూమిని ముగ్గురికి సమభాగములుగా నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంకు చెందిన తడికమళ్ళ నాగేశ్వరరావు, స్వాతి దంపతులకు ఇద్దరు అంగవైకల్యం కలిగిన పిల్లలకు దివ్యాంగుల పించను, దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్

## టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులు వచ్చేస్తున్నాయ్..!

## మంత్రి పువ్వాడ సూచనలతో మార్చిలో అందుబాటులోకి 16 ఏసీ స్లీపర్ బస్సులు.

## కొత్త బస్సును పరిశీలించి, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆరా సంస్థ ఎండి ఆరా..

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది.. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే కొత్త సూపర్ లగ్జరీ, నాన్ ఏసీ స్లీపర్, సీటర్ కమ్ స్లీపర్ బస్సులను ప్రారంభించిన సంస్థ.. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు హైటెక్ హంగులతో ఏసీ స్లీపర్ బస్సులను రూపొందించింది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులు మార్చి నెలలో అందుబాటులోకి రాబోతున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ బస్సులను సంస్థ నడపనుంది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు లహరిగా సంస్థ నామకరణం చేసింది. ఆయా బస్సులను మార్చి నెల నుండి అందుబాటులోకి తీసుకురావాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇప్పటికే సంస్థకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రజా రవాణాను మరింత పటిష్ట పరచి, సేవలను మరింత విస్తరించాలని సంకల్పంతో టిఎస్ ఆర్టీసి ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు



హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో కొత్త నమూనాతో ఏసీ స్లీపర్ బస్సును టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, పరిశీలించారు. బస్సులో ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించి.. ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణలో మొదటిసారిగా అందుబాటులోకి తీసుకువస్తోన్న టీఎస్ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి. రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పీవీముని శేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ (సీపీఎం) కృష్ణ కాంత్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ (సీఎంఈ) రఘునాథ రావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(సీటీఎం) జీవన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బస్సు ప్రత్యేకతలివే..!**

**12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో 30 బెర్తుల సామర్థ్యం ఉంది.**

**బెర్త్ ల వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది.**

**ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఏసీ స్లీపర్ బస్సుల్లో వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం కల్పించారు.**

**వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది.**

**ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ స్లీపర్ బస్సుల్లో వైఫై సదుపాయాన్ని కల్పించారు.**

**ప్రతి బస్సులోనూ రెండు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అవి కేబిన్‌లో, బస్సు లోపల ఉన్నాయి. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుంటాయి.**

**అందులో గమ్యస్థానాల వివరాలు కనిసిప్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది.**

**ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది.**

# సాగు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

## పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు కష్టాలు

## నీటి కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది

## ప్రభుత్వంపై సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం



**(ఖమ్మం/మధిర-విజయంన్యూస్)**

సాగు నీరు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు కష్టాలు రావడం బాధాకరమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. సోమవారం మధిర నియోజకవర్గంలోని ఆల్లపాడు కెనాల్ సాగర్ నీటి సమస్యను పరిశీలించేందుకు క్షేత్ర పర్యటన చేసిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పంటలన్నీ వేసి ఉన్నాయని నీటి సమస్య తలెత్తడంతో అవి ఎండిపోయే పరిస్థితి దాపురించిందని అన్నారు. రైతులు నీరు లేక ఎండిపోయిన తమ మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు భట్టి విక్రమార్క ను పంట చేలకు తీసుకువెళ్ళారని అన్నారు. ఎండిపోతున్న మొక్కజొన్న కంకులను భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు 800 క్యూసెక్కుల నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసినప్పుడు మాత్రమే వారబందిని పెట్టాలని కానీ రావాల్సిన నీటి కంటే తక్కువ స్థాయిలో కేవలం 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ వారబంధి పెట్టడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం ఆలోచన చేయాలని తెలిపారు. ఈ ప్రభుత్వం పంటలకు 50 శాతం కూడా నీళ్లు అందించలేకపోతున్నారని అన్నారు.బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు 800 క్యూసెక్కుల నీళ్లు రావాల్సి ఉండగా కేవలం 400 క్యూసెక్కుల నీళ్లు వచ్చినప్పుడు వారబంది పెట్టడం ఎందుకూ అన్నారు. పూర్తీ స్థాయిలో నీటి పంపిణీ జరగనప్పుడు వారమంది పెట్టడం సరైన పద్ధతి కాదని ఆ నీటి పంపిణీ మరికొన్ని రోజులు పెంచాలని అన్నారు. అలాగే బోనకల్ బ్రాంచ్ కెనాల్ ముందస్తుగానే ఈ మట్టి నీటిని అడ్డుకునే ఏవైతే ఉన్నాయో వాటిని అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తే నీటి సరఫరా అనేది పూర్తిస్థాయిలో జరుగుతుందని దీనిపై అధికారులు దృష్టి సారించాలని ఎక్కడెక్కడ రెగ్యులేటర్స్ అవసరం ఉన్నాయో వాటిని నిర్మించాలని అన్నారు.అనంతరం భట్టి విక్రమార్క పంటచేలో రైతులతో కలిసి భోజనం చేశారు.

# ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దు...

## పాలేరులో తెలంగాణ రైతు సంఘం రాస్తారోకో..

**(కూసుమంచి-విజయంన్యూస్)**

రైతులు వ్యవసాయ మోటార్లకు ఉపయోగించే ఆటోమేటిక్ స్టార్టర్లను విద్యుత్ అధికారులు తొలగిస్తున్నారని, అలా ఆటో స్టార్ట్ లను తొలగించవద్దని, ఇప్పటికే తొలగించిన మీటర్లను రైతులకు వెంటనే అందజేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పాలేరు గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు సరఫరా అని చెప్పి, ఇవ్వటం లేదని ,వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరా ఎప్పుడు సరఫరా అవుతుందో, ఎప్పుడు బంద్ అవుతుందో తెలియక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ఇబ్బందులను తట్టుకునేందుకే రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు ను వ్యవసాయ మోటార్లకు అమర్చడం జరిగిందని, వీటిని విద్యుత్ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వకుండానే ఆటోమేటిక్ స్టార్టర్ ను తొలగిస్తున్నారని దీంతో రైతులకు పంట పొలం దగ్గరికి వెళ్ళి చూసే సరికి స్టార్టర్లు మాయం అవటంతో, రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎకరం, రెండు ఎకరాల్లో రైతులు పొలానికి వచ్చి మోటర్ వేసివచ్చి ఇంటికొచ్చే సమయానికి మల్ల కరెంటు పోతుందని దీంతో రైతు మళ్ళీ పోలం దగ్గరికి వెళ్లి మోటర్ ఆన్ చేయాల్సిన వస్తుందని ఇలా చేయడంతో చిన్నా సన్న కారు రైతులు కూలినాలు పనిచేసుకునే జీవించే రైతులకు కూలి దొరకటం కష్టమవుతుందని ,రైతుల బాధలు అర్థం చేసుకొని ఇప్పటికైనా ఆటోమేటిక్ స్టార్టర్లను రైతు మోటార్ నుంచి తొలగించవద్దని తొలగించిన ఆటోమేటిక్ స్టార్టర్లను వెంటనే రైతులకు



అందజేయాలని, నిరంతరాయంగా వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకో అనంతరం విద్యుత్ అధికారి ఏఈకి విద్యుత్ ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దని కోరుతూ వినతి పత్రం ఇవ్వటం జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, యడవల్లి రమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కర్ణబాబు, రైతు సంఘం నాయకులు వెన్ను ఉపేందర్, పందిరి వీరారెడ్డి, వీరయ్య,టి. మాధవరావు, శీలం వెంకన్న,రంగయ్య, మల్సూరు ,విప్లవ్ ,చిన్న లచ్చు, శీల ఉమేష్ ,జగదీష్, రామకృష్ణ, పాలేరు గ్రామ రైతులు పాల్గొన్నారు

# మనఊరు-మనబడి అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**ఖమ్మం, ఫిబ్రవరి 20(విజయం న్యూస్):**

మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు-మన బడి కార్యక్రమ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద జిల్లాలో 426 పాఠశాలలను మొదటి విడత లో ఎంపిక చేసి, మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 15 శాతం పాఠశాలల పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకొని, ప్రారంభించుకున్నట్లు ఆయన అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, పనులు దగ్గరుండి పూర్తి చేయించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన వరకు ఎంబి రికార్డులు నమోదు చేసి, ఎఫ్టివోలు జనరేట్ చేయాలన్నారు. పనుల పూర్తిలో 29 శాతమే నమోదులు చేసినట్లు ఆయన తెలిపారు. రికార్డు నమోదు చేయకపోవడం, ఎఫ్టివోలు జనరేట్ చేయక పోవడంతో చెల్లింపులు ఆలస్యం అవుతున్నట్లు ఆయన అన్నారు. మంజూరు అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. పనులు ఈ విద్యా సంవత్సరం లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, డిఆర్డీఓ విద్యాచందన, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇలు, డిఇలు, ఏఇలు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.